# సమాజ సంస్కరణ పద్ధతి, సంస్కరణ కమిటీ బాధ్యతలు

(గౌరవనీయ ఉత్తరాధికారుల ఆదేశముల వెలుగులో)

అనువాదము

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

కూర్పు, సమర్పణ

మర్కజీ ఇస్లాహి కమిటి ఇండియా

Islahe Muaashira ke Tareeq aur
Islahi Committee ki Zimmadarian

Compiled by
Markazi Islahi Committee India
(Urdu)

Samaja Samskarana Paddati
Samskarana Committee Badhyatalu
(Telugu)
Translated by
Hafiz Syed Rasool Niyaz


| | |
|---|---|
| First Edition | : 2016 |
| Copies | : 1000 |
| Published by | : Mansooba Bandi Committee India, Qadian, Dist:Gurdaspur, Punjab, India, 143516 |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |


ఇతర వివరములకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No.: 1800-3010-2131

# ముఖ్యమైన విన్నపము

మనము దుష్టత్వమును జరగకముందే నివారించవలెనని గుర్తుంచుకొనుము. ఇందుకు చిత్తశుద్ధితో ప్రణాళిక రూపొందించవలెను. సంభవించే అవకాశమున్న ప్రతి దుష్టత్వము, వ్యాధిని నిరోధించుటకు, చికిత్స చేయుటకు సాధ్యమైన ప్రతి పరిష్కారమును సూచించుట ఇస్లాహి కమిటి ముఖ్య బాధ్యత.

ఇది సంస్కరణ, పర్యవేక్షణ కార్యమైనందున సహానుభూతి, ప్రేమ, మేలు, దుఆల ద్వారా సంస్కరణ చర్యలు చేపట్టుము. ఏదేని ఒక చోట ప్రయత్నించినను సహకారము లభించనిచో కేంద్రమునకు సమాచారము పంపుము. కమిటిలో చర్చకు వచ్చే సమస్యలన్నియు సభ్యుల వద్ద ఒక న్యాసము. బయట వాటిని చర్చించుట భావ్యము కానే కాదు.

❖❖❖

# ఇస్లాహి కమిటి పని చేయు పద్ధతులు

(హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్)

"ఇస్లాహి కమిటీలను నేను స్థాపించితిని. జాతీయ స్థాయిలో కూడ ఇస్లాహి కమిటీలను స్థాపించాలని దేశములన్నిటిని ఆదేశించితిని. కేన్సర్ (మేహ రోగము) వలె మారక ముందే కొన్ని పాపములను గుర్తించి నివారించుటకు ప్రయత్నించవలెను. వాటిని సంస్కరించుటకు ప్రయత్నించవలెను, తమ ప్రవర్తనల రోగుల స్వస్థతకు ప్రయత్నించవలెను. ............... నేను చేసిన ఉపదేశమేమనగా వివేకులు, దూరదృష్టి గల వ్యక్తులతో ఇస్లాహి కమిటి రూపొందించవలెను. ఎక్కడెక్కడ చెడు వాసన యున్నదో వారు వాసన చూచి తెలుసుకోవలెను. కనిపించకుండా యున్నచో వారి వాసన చూచే శక్తి ఎక్కడో ప్రమాదముందని గుర్తించవలెను. అనంతరం పూర్తి స్థాయి వ్యాధిగా మారకముందే నివారించవలెను. కాని ఎక్కడైనా అశాంతి ఏర్పడుటకు, కలహాలు మొదలగుటకు, హత్యకాండలు జరుగుటకు మీరు నిరీక్షించిన తరువాత చర్య తీసుకొన్నచో ఇది ఇస్లాహి కమిటి కాదు పోలీస్ కమిటి అగును. .... కేంద్ర స్థాయిలోనే కాక ప్రాంతీయ, పెద్ద నగరములలో పట్టణ స్థాయిలో కూడ వివేకవంతులతో కూడిన ఇస్లాహి కమిటీలను స్థాపించుట అనివార్యము. సామాన్య ప్రజలకు కనిపించక ముందే చెడులను గుర్తించే విధముగా యుండవలెను. .... ఏ ఏ వ్యాధులు వ్యాపించునో, ప్రబలే

అవకాశమున్నదో లక్షణములతో గుర్తించుము. వాటి నివారణ కొరకు ప్రయత్నించినప్పుడు మీరు అనగా ఒక్క ఇస్లాహి కమిటి వల్ల కాదు. గుర్తించి జమాఅత్‌ను హెచ్చరించుట, కార్యవర్గ సమావేశములో ప్రవేశపెట్టుట ఇస్లాహి కమిటి కర్తవ్యము. అనంతరం కార్యవర్గము సంయుక్తముగా ఒక్క పదవిదారుడు కాదు, కొన్ని సార్లు ఇద్దరు, ముగ్గురు, నలుగురు పదవిదారులను పనిలో నిమగ్నము చేయవలసివచ్చును. ఒక చోట ఇస్లాహ్ వ ఇర్షాద్ కార్యదర్శి జోక్యము యుండును. మరొక చోట కొన్ని స్థితులలో ఆర్థిక అవసరముండును. కొంత లిటరేచర్ ప్రచురించవలెను. కొన్ని చోట్ల పర్యటించవలసి వచ్చును. మురబ్బీల వ్యవస్థను క్రియాశీలకం చేయవలసి వచ్చును. సంక్షిప్తమేమనగా అనేక సాధ్యాసాధ్యములుండును. వీటిని కార్యవర్గ సమావేశములో నిశితంగా పరిశీలించవలసివచ్చును. కనుక ఇటువంటి సమస్యలను కార్యవర్గ సమావేశములో ప్రవేశపెట్టుము.”

(ఖుత్బాతె తాహిర్ సంపుటి 13 పుట 339-341)

“లక్షణములను బట్టి ఏ కుటుంబములో లోపములు ఏర్పడుచున్నవో గుర్తించుట కమిటి కర్తవ్యము. ఎవరి అమ్మాయిలు చేయిదాటిపోవుచున్నారు. ఎవరి అబ్బాయిలు హద్దులు దాటుచున్నారు. జమాఅత్ ప్రేమ బదులు వారి బంధము క్రమేణ తెగిపోయి ఇతరుల ప్రేమ వైపు మారిపోవుచున్నారు. ఇటువంటి వ్యక్తులను గమనించుచు ప్రేమ, ఆప్యాయతతో తిరిగి తీసుకొచ్చుట చాలా సులభము. సమస్య హద్దులు దాటిపోయి దుష్టత్వములు ఒకరి అంతర్భాగమైనప్పుడు ఆయా దుష్టత్వములను పట్టుకొని శరీరము నుండి దూరము చేసి పారవేయుట చాలా కష్టమగును”.

(ఖుత్బాతె తాహిర్ సంపుటి 11 పుట 310–311)

"తమ తమ పరిధిలో మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, మజ్లిస్ అన్సారుల్లాహ్, లజ్న ఇమాఇల్లాహ్‌తో ఈ (ఇస్లాహి కమిటి) పూర్తిగా ప్రయోజనము పొందవచ్చును. సమంజసముగా భావించినచో కొన్ని సమస్యలను ఖుద్దాముల్ అహ్మదియ్య ద్వారా పరిష్కరించుకొనుము. కొన్ని చోట్ల ముగ్గురు ఏకకాలంలో కృషి చేయవలసి వచ్చును. ఒక కుటుంబ సమస్య వచ్చినప్పుడు అక్కడ ఖుద్దాముల్ అహ్మదియ్యతో పాటు అన్సారుల్లాహ్ కూడ, లజ్న కూడ ప్రయత్నించవలసి వచ్చును".

(ఖుత్బాతె తాహిర్ సంపుటి 11 పుట 311)

"సంస్కరించుటకు మీరు ప్రయత్నించుము. మొదటి విషయము న్యాయము. న్యాయమును పాటించుము. అప్పుడే మీలో సంస్కర్త అయ్యే ప్రతిభ పుట్టును. సంస్కర్తలగుము. సంస్కర్త సమయమున అశాంతి పెరిగేంత వరకు నిరీక్షించకూడదు. ఎక్కడెక్కడ అశాంతికి ఆస్కారములు పుట్టుచున్నవో సంకేతములతో గుర్తు పట్టగలరు. ఆయా కుటుంబముల వరకు చేరుము. ఆయా నవయువకుల వరకు చేరుము. వారిని పరుగెత్తి పట్టుకోదలచినను పట్టుకోలేని దశకు చేరకముందే వారి వద్దకు చేరగలరు. అప్యాయతతో వారిని ఆవరించి తిరిగి తీసుకొని రాగలరు. ఇదే సమయంలో మీరు ఇతర సంస్కరణ వైపు కూడ దృష్టి సారించినచో మీ శుభముతో జాతులు రక్షించబడునను అల్లాహ్ తఆలా వాగ్దానము పూర్తి అగును".

(ఖుత్బాతె తాహిర్ సంపుటి 11 పుట 314)

❄❄❄

# హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్

అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

# ఉపదేశములు

4 సెప్టెంబర్ 2005

## అహ్మదియ్య జమాఅత్ జర్మని జాతీయ కార్యవర్గముతో సమావేశము

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఏ ఏ కేంద్రములో నమాజ్ కేంద్రములో లోపమున్నదో లేదా గతములో మస్జిద్ వచ్చేవారు ఇప్పుడు రాకపోవడానికి, వారి సంతానము రాకపోవడానికి కారణమేమిటో పరిశీలించవలెను. సంస్కరణ కొరకు ఊహించిన పద్ధతిలో సఫలము లభించనిచో ఇంకే విధముగా సంస్కరణ చేయవచ్చునో మరింత ఆలోచించవలెను.

మీకు ఎన్ని జమాఅత్‌లు సోమరితనము గల వారి పట్టిక పంపినవి? ఆయా పట్టికలను మీరు మురబ్బీలకు సమర్పించినారా అని శిక్షణ కార్యదర్శిని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. అనంతరం హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇటువంటి వ్యక్తుల పట్టికయే లేనప్పుడు పని ఎలా జరుగును. ఎలా సంస్కరణ చర్యలు చేపట్టవచ్చును. దీని గురించి ఇస్లాహి కమిటి చేసిన పని ఏమిటని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మొదట పట్టికలు సిద్ధము చేసుకొని, వరుసగా

సంప్రదించుము. సంప్రదించిన తరువాత వారికి నచ్చజెప్పవలెను. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. విధిగా ఫలితములు రావలెను. ఎందరి గురించి ఫిర్యాదు యుండెను, ఎందరి సంస్కరణ జరిగినది. ఎందరి సహాకారము లభించినది. ప్రయత్నించినను సహకారమందించని వ్యక్తుల పట్టిక నాకు పంపుము.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 14 అక్టోబర్ 2005)

13 సెప్టెంబర్ 2005

## స్వీడన్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

హుజూరె అన్వర్ ఇట్లనిరి: మీరు మీ ఇస్లాహి కమిటీని కూడ క్రియాశీలకం (Active) చేయుము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. సంస్కరణ ఒక పెద్ద కార్యము. ఒకరిని సంస్కరించుటలో అలసటకు గురి కాకూడదు. నాలుగు వేల సార్లు చెప్పవలసి వచ్చినను చెప్పుము. అలసిపోకూడదు, నిరాశ చెందకూడదు, మృదువుగా నచ్చ చెప్పుచు పోవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 28 అక్టోబర్ 2003)

9 జూన్ 2006

## జాతీయ లజ్న ఇమాఇల్లాహ్ జర్మనీ కార్యవర్గముతో సమావేశము

హుజూరె అన్వర్ జాతీయ శిక్షణ కార్యదర్శితో ఇట్లనిరి. లజ్న తమ ఇస్లాహి కమిటీని స్థాపించవచ్చును. దీని సభ్యులు జాతీయ సదర్ లజ్న, స్థానిక సదర్ లజ్న, నాయిబ్ సదర్, శిక్షణ కార్యదర్శి, సీనియర్ లజ్న సభ్యురాల్లు. కాని ఈ కమిటి స్త్రీలకు సంబంధించిన సమస్యలనే (Deal) పరిష్కరించును. కొన్ని చోట్ల అబ్బాయిలు కూడ (involve) పాల్గొందురు, ఇటువంటి సమస్యలను కేంద్ర ఇస్లాహి కమిటిలో మాత్రమే

ప్రవేశపెట్టవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 07 జూలై 2006)

5 మే 2008

## నైజేరియా జాతీయ కార్యవర్గముతో సమావేశము

హుజూరె అన్వర్ జాతీయ శిక్షణ కార్యదర్శితో ఇట్లనిరి. జాతీయ స్థాయిలో, స్థానిక స్థాయిలో కూడ ఇస్లాహి కమిటీలను ఏర్పాటు చేయుము. ఏదేని శిక్షణ కమిటి స్థాపించియున్నచో అది ఏ పని చేయుచున్నది. అధికారికంగా ఇస్లాహి కమిటీలను ఏర్పాటు చేయుము. శిక్షణ కార్యదర్శి స్వయముగా ఇస్లాహి కమిటి అధ్యక్షునిగా యుండును. (1) దీని సభ్యులలో ముబల్లిఘ్ ఇంచార్జి, సదర్ అన్సారుల్లాహ్, సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్న ఇమాఇల్లాహ్ ప్రతినిధి, జమాఅత్‌కు చెందిన ఒక సభ్యుడు (ఈ కార్యమునకు తగిన వ్యక్తి) యుందురు. ఈ కమిటీలను ప్రతి చోట ఏర్పాటు చేయుము. మీరు అనేక సమస్యలను పరిష్కరించగలరు.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 11 జూలై 2008)

5 మే 2008

## నైజేరియా సంస్థ ముబల్లిఘీన్లతో సమావేశము

ఇస్లాహి కమిటి గురించి హుజూరె అన్వర్ ఇట్లు సూచించిరి. సమస్య తలెత్తినప్పుడు మాత్రమే చూడకూడదు. సమస్య తలెత్తక ముందటి స్థితులపై దృష్టి యుండవలెను. ఇక్కడి నుండి సమస్య తలెత్తవచ్చునని తెలిసియుండవలెను. సమస్య చేతులు దాటకముందే దానిని సంస్కరించుట అనివార్యము.

(1) ఇప్పుడు హ్రజ్రత్ ఖలీపతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇస్లాహి కమిటి అధ్యక్షులుగా అమీర్ / సదర్‌నే నియమించిరి.

అవినీతికి పాల్పడే పదవిదారులను తమ పదవుల నుండి తొలగించుము. వారితో సేవ తీసుకోకూడదు. వారిని సంస్కరించుట ముబల్లిఘ్ బాధ్యత. వారికి ఇస్లాం బోధన తెలుపుము. వారిని సంస్కరించుము. సమస్య చేయి దాటకముందే దానిని సంస్కరించుట అనివార్యము.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 11 జూలై 2008)*

07 జూన్ 2006

**జర్మని జాతీయ కార్యవర్గముతో సమావేశము**

ఒక శిక్షణ విషయము సూచించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. తమ సమావేశముల, సభల విషయములను రక్షించుము. ఇది ఎంతో ప్రాథమిక విషయము. సమావేశముల విషయములు న్యాసములు. కనుక వాటిని గోప్యముగా యుంచవలెను.

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 07 జూలై 2006)*

# పదవిదారులు ప్రతి విషయమును విస్మరించకూడదు

వ్యాధిని గుర్తించగానే సదా దానిని వెంటనే పట్టుకొని అక్కడే దానిని ముక్కలు ముక్కలు చేయవలెను. పదవిదారులు ప్రతి విషయమును విస్మరించకూడదు, ఆరంభములోనే ప్రతి చెడును నివారించుటకు ప్రయత్నించవలెను. ఎట్టి పరిస్థితిలో దానిని పెరగనివ్వకూడదు, వ్యాపించనివ్వకూడదు. కేంద్ర ఇస్లాహి కమిటి కూడ ఇటు వైపు దృష్టి సారించవలెను. ఇదే సూచనను స్థానిక ఇస్లాహి కమిటీలన్నిటికి కూడ పంపగలరు. దీని ప్రకారము తమ జమాఅత్‌లలో గమనించుచుండవలెనని

వారికి నొక్కి చెప్పుము. సంస్కరించదగ్గ ప్రతి విషయములో తక్షణమే చర్యలు చేపట్టి మీకు నివేదిక పంపవలెను. నా వరకు కూడ వార్త రాని విధముగా చెడును విస్మరించుట భావ్యము కాదు. విస్మరణ అనగా చెడును సమాజములో చర్చించకూడదు. పదవిదారులు ఏదేని చెడును దాచిపెట్టినచో వారు తమ కర్తవ్యము పట్ల అవినీతికి పాల్పడినట్లే అగును. ఈ అంశములో నాకు అందుచున్న నివేదికల ప్రకారము ఉపశాఖల, జమాఅత్ పదవిదారులు కూడ తమ కర్తవ్యముల హక్కు చెల్లించడం లేదని తెలియుచున్నది. కొందరి పెద్దల తప్పులను విస్మరించుచు కొందరి చిన్నవారికి వెంటనే శిక్ష ఇప్పించుచున్న ధోరణి కనిపించుచున్నది. ఇటువంటి సమస్యలన్నిటిని ఇక్కడికి పంపుట మీ బాధ్యత. అనంతరం తన ఇష్టానుసారము తీర్మానించుట వర్తమాన ఖలీఫా పని.

ఇస్లాహి కమిటీల గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబె ఇచ్చిన సూచనలు, నేను ఇచ్చిన సూచనలను క్రోడీకరించి జమాఅత్‌లకు పంపుము. ఇంకా వివిధ దేశముల జాతీయ కార్యవర్గములకు, ఉపశాఖల కార్యవర్గములకు నేను వివిధ సందర్భములలో ఇచ్చిన సూచనలు అల్‌ఫజల్, ఇతర పత్రికలలో ముద్రించబడినవి. వీటి ఆధారముగా ఇస్లాహి కమిటీలు స్థానిక, కేంద్ర స్థాయిలో పని చేయవలెను.”

(లేఖ హుజూరె అన్వర్ 5.11.2010)

31 డిసంబర్ 2004

## ఫ్రాన్స్ అహ్మదియ్య జమాఅత్
## జాతీయ కార్యవర్గముతో సమావేశము

“M.T.A. (ఎమ్.టి.ఏ.) కూడ ప్రతి గృహములో యుండవలెను. ఖుత్బా వినాలని సూచించడం సరిపోదు, ఎం మంది విన్నారో క్రమం

తప్పకుండా (Data) వివరాలు సేకరించవలెను. ఖుత్బా వినని లేదా శ్రద్ధగా వినని వారి గృహములలో తరచుగా వివాదములు, సమస్యలు తలెత్తును.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 11 ఫిబ్రవరి 2005)

3 మే 2005

## మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యా కీనియా కార్యవర్గముతో సమావేశము

శిక్షణ క్రమంలో అన్ని మజాలిస్‌లలో క్రమం తప్పకుండా తరగతులు నిర్వహించవలెనని హుజూరె అన్వర్ అనిరి. యువకులకు పవిత్ర ఖుర్ఆన్ చదవడం నేర్పవలెను. నమాజ్, దాని అనువాదము కూడ నేర్పించవలెను. ధార్మిక విషయములు తెలిసియుండవలెను. నమాజులను సలుపే వైపు శ్రద్ధ కలిగియుండవలెను. తమ శిక్షణ తరగతులలో ముబల్లిఘీన్, ముఅల్లిమీన్లతో సహాయము తీసుకొనుము.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 20 మే 2005)

3 మే 2005

## మజ్లిస్ అన్సారుల్లాహ్ కీనియా జాతీయ కార్యవర్గముతో సమావేశము

ఖాయిద్ శిక్షణను ఆదేశించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి నాసిర్ ఐదు నమాజులను చదివే విధముగా ప్రయత్నించుము, నమాజ్ సామూహికంగా చదవవలెను, జుమా నమాజ్‌లో క్రమం తప్పకుండా పాల్గొనవలెను. ఖలీఫతుల్ మసీహ్ ఖుత్బాలను విధిగా వినవలెను. పవిత్ర ఖుర్ఆన్‌ను చూచి చదవగల వారు ప్రతి రోజు తప్పక చదవవలెను. కనీసం రెండు రుకూలను చదవవలెను. పవిత్ర ఖుర్ఆన్‌ను చూచి చదవలేని

వారి కొరకు ప్రత్యేక పాఠములు నిర్వహించవలెను. మంచిగా పఠించగల వ్యక్తి వారి కొరకు రెండు రుకూలను చదవవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 20 మే 2005)

27 జూన్ 2005

## మజ్లిస్ ఖద్దాముల్ అహ్మదియ్య అమెరికా జాతీయ కార్యవర్గముతో సమావేశము

"శిక్షణ కార్యదర్శిని హుజూరె అన్వర్ ఇట్లు ఆదేశించిరి. ఏ యువకులతో మీకు సంప్రదింపులు లేవో వారితో సంప్రదింపుల కొరకు ప్రణాళిక రచించుము. మస్జిద్‌నకు రాని, అందుబాటులో యుండని యువకుల (Data) వివరములు సేకరించుము. ఈ విధముగా యువకులను తమ దగ్గరికి చేర్చుకొని తమతో కలుపుకొనుము.

యువకులను మస్జిద్‌నకు రప్పించుటకు ఆకర్షణ (Attraction) కల్పించుమని హుజూరె అన్వర్ సూచించిరి. దేశములో మొత్తం 60 జమాఅత్‌లు యుండగా 40 జమాఅత్‌లలో ఆటలకు తగిన ఏర్పాట్లు జరుగుచున్నవని హుజూర్‌నకు తెలుపబడెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 12 ఆగస్టు 2005)

5 జూలై 2005

## కెనడా జాతీయ కార్యవర్గముతో సమావేశము

ఎంత మంది M.T.A. (ఎమ్.టి.ఏ.) వింటున్నారో, ఎందరు వినడం లేదో పరిశీలించమని హుజూరె అన్వర్ శిక్షణ వాభాగమును ఆదేశించిరి. కొన్ని భవన సముదాయములలో M.T.A. లేదు. కొన్ని చోట్ల డిష్ పెట్టుటకు అవకాశము లేదు. వారే విధముగా వింటున్నారో

లేదా కేసెట్ మొ॥ ద్వారా వింటున్నారా తెలుసుకోవలెను. ఏదేని ప్రత్యేక శిక్షణ అంశము యున్నచో దానిని ముద్రించి ఇంటింటికి పంపించవచ్చును. వాహనములలో ప్రయాణించేవారికి ఆడియో క్యాసెట్లు అందించవచ్చును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మస్జిద్‌నకు వచ్చే వారు రెండు రకాలు. ఒకరు సహకారము అందించేవారు, రెండవ రకము ప్రజలు వచ్చినను ఎలాంటి సహకారము అందించరు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మూడవ రకం వ్యక్తులు మస్జిద్‌నకు రారు లేదా చాలా తక్కువ వచ్చెదరు. వారు వ్యవస్థకు అందుబాటులో యుండరు. ఇటువంటి వారి శిక్షణ కొరకు ఎక్కువ కార్యక్రమములు చేపట్టవలెను. ఒకే సూత్రము వీరందరికి వర్తించదు. ప్రతి రకమైన వారికి విభిన్న కార్యక్రమములు నిర్వహించవలెను. కనుక తమ శిక్షణ కార్యక్రమములను ఈ విధముగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయుము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని కార్యక్రమాలను ఉపశాఖలతో కలిసి మీరు మంచిగా నిర్వహించగలరు లేదా వారి కార్యక్రమాలలో సహకరించి మంచి స్థితిని కల్పించవచ్చును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మీరు ఉపశాఖలకు కార్యక్రమాలు రచించి ఇవ్వకూడదు, వారి కార్యక్రమాలలో వారికి సహకరించుము.

హుజూరె అన్వర్ ఇస్లాహి కమిటి కార్యక్రమాల గురించి నివేదికను జాతీయ శిక్షణ కార్యదర్శిని అడిగి తెలుసుకొనిరి. ఇది చాలా పెద్ద కార్యము. సమస్యలు పెరుగుచున్నవి. అందుకే ఇటువైపు ప్రత్యేక దృష్టి సారించగలరని హుజూరె అన్వర్ అనిరి.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 19 ఆగస్టు 2005)

11 సెప్టెంబర్ 2005

## డెన్మార్క్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

శిక్షణ కార్యదర్శిని ఆదేశించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. కుటుంబములతో వ్యక్తిగత సంప్రదింపులు ఏర్పడనంత వరకు ప్రజలతో సంప్రదింపులు ఏర్పడవు. అప్పటి వరకు శిక్షణ ఫలితములు కూడ లభించవు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. జమాఅత్‌తో ముందుగానే సంబంధము లేదా సంప్రదింపులు యున్నవారే మస్జిద్‌నకు వచ్చెదరు. కాని మస్జిద్‌నకు రాని వారిని ఎలా రప్పించాలో ఆలోచించవలెను. వారి కొరకు కార్యక్రమాలు నిర్వహించవలెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇటువంటి వారిని తిరిగి రప్పించుటకు కార్యవర్గ సమావేశములో కలిసి కూర్చొని ఆలోచించవలెను, కార్యక్రమాలు నిర్వహించవలెను, అనంతరం కార్యరూపం దాల్చిన విషయముల నివేదిక రావలెను.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. మీ దగ్గర జనాభా తక్కువ యున్నది. అందుకే వెనుకకు జరిగిన వారు కనిపింతురు. వారిని తీసుకరావలెను. వారి స్వభావము ప్రకారము కార్యక్రమాలు నిర్వహించి వారిని దగ్గరికి తీసుకరావడానికి ప్రయత్నించ వలెను. ఈ బలహీన కుటుంబములను ఎలా దగ్గరికి తీసుకరావలెనో యువకులు తమ కార్యక్రమాలు నిర్వహించవలెను, స్త్రీలు తమ కార్యక్రమాలు నిర్వహించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పదవిదారులు కూడ తమను తాము పరిశీలించుకోవలెను. తమ గృహములలోనే సరైనచో శుభము గృహముల నుండే వెలువడును. తమ గృహములను కూడ పరిశీలించుకోవలెను. ఇక్కడ మస్జిదులలో తమ సమావేశములతో పాటు యువకులను ఆకర్షించు

కార్యక్రమాలు కూడ యుండవలెను. అభిప్రాయము తెలుపుటకు ఏదో ఒక అంశము యుండవలెను. ఇండోర్ ఆటల ప్రణాళిక రచించవలెను. మీరు ఉపదేశించవచ్చును కాని కఠినముగా ప్రవర్తించకూడదు. కనుక ఉపదేశించుచు పోవుము. ప్రతి అహ్మదీయ బాలున్ని సంస్కరించవలెను. తమ గృహము నుండి శిక్షణ మొదలు పెట్టుము. ఇంటర్నెట్ వ్యాధి శాశ్వతమైనది. ప్రవర్తనలను టి.వి. ప్రసారములు చెడగొట్టును. హుజూరె అన్వర్ ఇంకను ఇట్లనిరి. తల్లిదండ్రులు గృహములలో సమయము ఇవ్వనప్పుడు పిల్లలు బయట శాంతిని వెతుకుదురు. తద్వారా తప్పుడు స్నేహము లభించును. ఈ సమాజములో యుండదలచినచో సామాన్య స్థితుల కంటే ఎక్కువ త్యాగములు సమర్పించవలెను. గృహము నుండే శిక్షణ మొదలగును. తల్లిదండ్రులు నమాజ్ చదివినప్పుడు, పవిత్ర ఖుర్ఆన్ పఠించినప్పుడు పిల్లలు కూడ ప్రభావితమగుదురు, అనంతరం అలాగే చేయుదురు.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 21 అక్టోబర్ 2005)

14 సెప్టెంబర్ 2005

## మజ్లిస్ ఖద్దాముల్ అహ్మదియ్యా స్వీడన్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

శిక్షణ కార్యదర్శితో ఇట్లనిరి. నమాజుల హాజరీ వైపు శ్రద్ధ వహించుము. ఎందరు యువకులు నమాజ్ చదువుచున్నారో, ఎందరు పవిత్ర ఖుర్ఆన్ పఠించుచున్నారో మీకు తెలిసియుండవలెను. మస్జిద్‌నకు రాని వారికి ఆప్యాయతతో నచ్చచెప్పుము. మీ దగ్గర పూర్తి వివరములు యుండవలెను. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. మీ మాట వినని వారిని సంప్రదించుటకు వారి మిత్రులకు

అప్పగించవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 28 అక్టోబర్ 2005)

7 జనవరి 2006

### మజ్లిస్ ఖద్దాముల్ అహ్మదియ్యా భారత్‌తో సమావేశము

శిక్షణ కార్యదర్శిని ఉపదేశించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. మీరు మీ ఎనిమిది వందల మజ్లిసులను సంస్కరించవలెను. తమ కార్యక్రమాలను పరిశీలించుము. తమ శిక్షణ ప్రణాళికలను పరిశీలించుము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ చదివే యువకులు ఎందరున్నారో వివరాలు సేకరించుము. మీ మజ్లిసుల నివేదికలో శిక్షణ విభాగములో దీనిని ప్రస్తావించవలెను. నివేదిక రావలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఫజర్, ఇషా నమాజులో ఎంత మంది యువకులు వచ్చుచున్నారు. మజ్లిసుల నుండి దీని నివేదిక కూడ తెప్పించుకొనుము. ఐదు నమాజులు ఎందరు చదువుచున్నారు. మస్జిద్‌నకు వచ్చి ఎందరు చదువుచున్నారు. పవిత్ర ఖుర్ఆన్ ఎందరు పఠించుచున్నారు. వసియ్యత్ వ్యవస్థలో ఎందరు చేరినారు. మీ వద్ద ఈ వివరములన్నియు యుండవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 03 మార్చి 2006)

7 ఏప్రిల్ 2006

### మజ్లిస్ ఖద్దాముల్ అహ్మదియ్యా సింగాపూర్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

శిక్షణ కార్యదర్శితో ఇట్లనిరి. మస్జిద్‌నకు వచ్చే వ్యక్తుల శిక్షణ కొరకు కార్యక్రమాలు నిర్వహించబడును. కాని మస్జిద్‌నకు రాని వారి,

అందుబాటులో యుండని వారి కొరకు ఏ కార్యక్రమాలు చేపడుచున్నారు. వారి శిక్షణ కొరకు కూడ కార్యక్రమాలు నిర్వహించమని హుజూరె అన్వర్ అనిరి. ఒకరి తాత ముత్తాతలు అహ్మదీయులైనను ఇప్పుడు అందుబాటులో లేని వారిని సంప్రదించుము. వారిని మస్జిద్‌నకు తీసుకొని రాగలరు, అనంతరం ఈ సంప్రదింపులను శాశ్వతముగా కొనసాగించగలరు.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 28 ఏప్రిల్ 2006)

8 ఏప్రిల్ 2006

## అహ్మదియ్య జమాఅత్ ఇండోనేషియా జాతీయ కార్యవర్గముతో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా సమావేశము

మీ వార్షిక ప్రణాళికలేమిటని శిక్షణ కార్యదర్శిని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. శిక్షణ వైపు అధిక శ్రద్ధ వహించమని ఆదేశించిరి.

దేశములో యున్న మస్జిదులు, కేంద్రములలో అహ్మదీయులు ఆయా మస్జిదులు, కేంద్రములకు ఎంతెంత దూరము నుండి వచ్చుచున్నారు. గ్రామాలలో కేంద్రములకు సమీపములోనే యున్నారు, కాని పట్టణములలో దూరము, వివిధ దూరములలో యున్నారని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలాకు తెలుపబడెను. ఏ నమాజ్‌లో ఎక్కువ హాజరవుతారు, ఎంత శాతం మంది హాజరవుతారని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రశ్నించిరి. ప్రతి జమాఅత్ శిక్షణ కార్యదర్శి క్రమం తప్పకుండా మీకు నమాజులలో హాజరు గురించి నివేదిక పంపాలని సూచించుము.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 5 మే 2006)

18 ఏప్రిల్ 2006

## మజ్లిస్ ఖద్దాముల్ అహ్మదియ్య ఆస్ట్రేలియా జాతీయ కార్యవర్గముతో సమావేశము

యువకుల మొత్తం సంఖ్యలోని ఎందరు ఐదు పూటల నమాజ్ చదువుచున్నారు, ఎందరు సామూహికంగా చదువుచున్నారని శిక్షణ కార్యదర్శిని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. ప్రతి మజ్లిస్‌లో కేంద్రముతో పాటు ఉపకేంద్రము కూడ యున్నదా అని హుజూర్ ప్రశ్నించిరి. బలహీనముగా యున్న యువకలు, నమాజ్‌కు రాని యువకులతో శిక్షణ పొందిన యువకులను జత చేయుమని హుజూరె అన్వర్ సూచించిరి. ఆ యువకులు వారిని నమాజ్ చదివేవిధంగా చేయవలెను. స్వయముగా వారితో కలిసి తాము కూడ నమాజ్‌ను వీడే వారు కాకూడదు.

ఎంత మంది యవకులు ఎమ్.టి.ఏ. ద్వారా ఖుత్బా వింటున్నారని హుజూరె అన్వర్ శిక్షణ కార్యదర్శిని ప్రశ్నించిరి. హుజూరె అన్వర్ పరిశీలించిన తరువాత ఇట్లనిరి. ఖుత్బా వినని వారి కొరకు ప్రణాళిక రూపొందించుము. పవిత్ర ఖుర్ఆన్ చదివేవారి యువకులెందరున్నారని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. పవిత్ర ఖుర్ఆన్‌ను క్రమం తప్పకుండా, వరుసగా పఠించని వారి సంఖ్య ఎంత యున్నది. నెలలో పదిహేను రోజులు పఠించే వారి సంఖ్య ఎంత గలదు.

పఠించనవారికి పదిహేను రోజులు చదివించవలెను. నెలలో పదిహేను రోజులు పఠించినప్పుడు వారికి శాశ్వత అలవాటు పడును.

కేంద్ర జాతీయ కార్యవర్గము ఖుద్దాముల్ అహ్మదియ్య నుండి కూడ హుజూరె అన్వర్ సామూహిక నమాజ్ చదివే వారి విషయమును పరిశీలించి, ఇట్లనిరి. కార్యవర్గములోని ఒక సభ్యుడు కనీసం రోజు ఒక

నమాజ్ సామూహికంగా చదవనిచో అతడు ఇతరులకు ఏమి నేర్పును. ప్రతి రోజు పఠించేవారెందరున్నారని హుజూరె అన్వర్ కార్యవర్గ సభ్యులను ప్రశ్నించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి రోజు పఠించే అలవాటు చేయుము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. దూరము జరిగిన యువకులను వారి మిత్రుల ద్వారా దగ్గరికి చేర్చుకొనుటకు ప్రయత్నించుము.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 26 మే 2006)

18 ఏప్రిల్ 2006

## అహ్మదియ్య జమాఅత్ ఆస్ట్రేలియా జాతీయ కార్యవర్గముతో సమావేశము

శిక్షణ గురించి మీ వార్షిక ప్రణాళిక ఏమిటని శిక్షణ కార్యదర్శిని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. వెనుకకు జరిగిన వారికి ఎలా శిక్షణ ఇచ్చుచున్నారు, వారి కొరకు ఎలాంటి కార్యక్రమము నిర్వహించినారు, వారిని సంప్రదించుటకు ఏమేమి చేసినారని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. పదవిదారునిగా ఒక సంబంధముండవలెను, మరొక సంబంధము సోదరునిగా, స్నేహితునిగా, సానుభూతిపరునిగా యుండవలెను. ఇటువంటి వారిని సంప్రదించుటకు మురబ్బి, అమీర్ లేదా శిక్షణ కార్యదర్శి స్వయముగా పోవలసిన అవసరం లేదు. ఇటువంటి వారిని తిరిగి రప్పించుటకు లేదా సంప్రదించుటకు ఎవరిని ఉపయోగించవచ్చునో చూడగలరు.

శిక్షణ కార్యదర్శికి సూచనలిచ్చుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ముసుగు అనేది స్త్రీల బాధ్యత మాత్రమే కాదు. పురుషుల పని కూడ. ఇక్కడికి వచ్చి పలు స్త్రీలు ముసుగును తగ్గించినారు. సమంజసముగా లేని వస్త్రధారణకు అలవాటు పడినారు. ఇందులో పురుషుల పొరపాటు

గలదు. పురుషులు నియంత్రణరహిత అనుమతించినారు. స్వయముగా కాంప్లెక్స్ (క్లిష్టత) కు గురైనారు.

ఇటువంటి సమస్యలలో పురుషులకు నచ్చచెప్పవలసిన అవసరమున్నదని హుజూరె అన్వర్ తెలిపిరి. భేటి సమయములలో నేను ప్రశ్నించగా మాతో పురుషులు వీధులలో తిరగటానికి సిగ్గుపడుచున్నారని అధికులు సమాధానమిచ్చిరి. ముసుగు ప్రగతి వైపు పోవలెను, కాని క్షీణత వైపు పోకూడదని హుజూరె అన్వర్ అనిరి. మీరు వారి శ్రేయోభిలాషి అని ప్రతి ఒక్కరు భావించవలెను. సమాజములో దిగజారుడుతనం యుండకూడదు, ఒక స్థాయికి చేరిన తరువాత అడుగులు ముందుకు పడవలెనని హుజూరె అన్వర్ అనిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. శరీరమును కప్పుకొనే స్వభావము మానవునిలో గలదు. వస్త్రధారణ మంచిగా యుండవలెను. పాకిస్తాన్ నుండి వచ్చిను వారు తమ ముసుగును విప్పివేసినచో తమ ముసుగును వీడకూడదని నచ్చచెప్పవలెను. మృదువుగా చెప్పి గమనించుచుండవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజులకు రాని వారిని మస్జిదులకు తీసుకొని రావలెను. ప్రతి ఆరవ ఖుత్బా శిక్షణ గురించి యుండవలెను. ప్రతి నాలుగవ ఖుత్బా ధన త్యాగము, ప్రార్థనల గురించి యుండవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 26 మే 2006)

03 మే 2006

## ఫిజి జాతీయ కార్యవర్గముతో
## హుజూరె అన్వర్ సమావేశము

శిక్షణ కార్యదర్శితో వారి కార్యక్రమాలను తెలుసుకొంటూ హుజూరె అన్వర్ సూచించుచు ఇట్లనిరి. సామూహిక నమాజ్ వైపు దృష్టి

సారించుము. ఎంత మంది వచ్చుచున్నారు, ఐదు పూటల నమాజులలో హాజరి ఎంత యుంటున్నదో మీరు పరిశీలించవలెను. నమాజులలో హాజరీని పెంచుము. ఇంతకు ముందు నమాజులలో వచ్చేవారు ఇప్పుడెందుకు రావడం లేదో తెలుసుకొనుము. అన్ని జమాఅత్‌లలో ఇటువైపు శ్రద్ధ వహించవలసిన అవసరమున్నదని హుజూరె అన్వర్ అనిరి. ఈ విషయములో మీరు చేసిన కృషి వలన ఏర్పడిన ఫలితము మీకు తెలియనిచో మీరు మున్ముందు కార్యక్రమాలు నిర్వహించలేరు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుట, ఎందరు ప్రతి రోజు పవిత్ర ఖుర్‌ఆన్ పఠించుచున్నారో తెలుసుకొనుట ఒక పెద్ద కార్యము. ఇది కూడ శిక్షణ కార్యదర్శి బాధ్యత. ఏ ఏ పనులు చేయవలెనో ఏ ఏ పనులు చేయకూడదో పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదివితేనే తెలియును.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర సభలలో ఇతరులను ఆహ్వానించవలెనని హుజూరె అన్వర్ సూచించిరి. ఎంత మంది నమాజులు చదవరో, ఇంట్లో కూడ నమాజ్ చదవరో చాలా లోతుగా పరిశీలించవలెనని హుజూరె అన్వర్ సూచించిరి. వారి వివరాలు సేకరించి వారి శిక్షణ కొరకు కార్యక్రమాలు నిర్వహించుము. గృహములో నమాజ్ చదవని వారిని గృహములో నమాజ్ చదివేటట్లు చేయుము. ఇది మురబ్బీల, శిక్షణ కార్యదర్శుల బాధ్యత.

జమాఅత్ స్త్రీల శిక్షణ వైపు కూడ దృష్టి సారించవలసిన అవసరమున్నది. స్త్రీలలో కొందరికి నమాజ్ తెలియదు, వారు తమ పిల్లలకు ఎలా నేర్పుదురు. పిల్లలకు తల్లి శిక్షణ ఇచ్చును. తండ్రి తన పనులకు ఇంటి నుండి బయటికి పోవును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. కేంద్ర స్థాయిలో జరిగే సభలలో శిక్షణ గురించి కార్యక్రమాలు, ఉ

పన్యాసములు యుండవలెను. పురుషులు కూడ స్వయముగా నమాజ్ చదవవలెను. తమ స్త్రీలను కూడ నమాజ్ చదివేటట్లు చేయుము. తమ పిల్లలను కూడ నమాజ్ చదివేటట్లు చేయుము. స్వయముగా పవిత్ర ఖుర్‌ఆన్ చదువుము. గృహములలో వారి స్త్రీలు కూడ పవిత్ర ఖుర్‌ఆన్ పఠించవలెను, వారి పిల్లలు కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించవలెను.

ఇక్కడ శిక్షణ ఒక పెద్ద సమస్య అని హుజూరె అన్వర్ అనిరి. భార్యాభర్తల సంబంధములు పరస్పరం అన్యోన్యంగా యుండవలెను. వివాహములు జరుగును, అనంతరం విడిపోవుదురు. ఈ శిక్షణ సమస్యలను వారు పరిష్కరించవలెను. ఒకరికి శిక్ష విధించినప్పుడు, ఆ ప్రకటన అయిన తరువాత వారికి పశ్చాత్తాపము కలుగును.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 16 జూన్ 2006)

07 మే 2006

## అన్సారుల్లాహ్ న్యూజిల్యాండ్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

మీ పథకము, కార్యక్రమము ఏమిటని శిక్షణ కార్యదర్శిని హుజూరె అన్వర్ ప్రశ్నించి, ఇట్లు సూచించిరి. ఎంత మంది అన్సార్ సామూహిక నమాజ్ చదువుచున్నారు, ప్రతి రోజు (పవిత్ర ఖుర్‌ఆన్) పఠించుచున్నారు. ఎందరు తమ పిల్లల శిక్షణ వైపు శ్రద్ధ వహించుచున్నారో మీ దగ్గర సరియైన వివరములు (రికార్డు) యుండవలెను. గృహములలో ధార్మిక విషయములు మాట్లాడవలెను, మసీహ్ మౌవూద్ విషయములు మాట్లాడవలెను, వారి పుస్తకములు చదువుము. గృహములలో ధార్మిక వాతావరణముండవలెను, పిల్లలు నమాజ్ చదవవలెను, పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించవలెను, అన్సార్ ఇటువైపు దృష్టి సారించవలెనని హుజూరె అన్వర్

అనిరి.

మీరు తమ రాబోవు తరంను రక్షించదలచినచో వారి విద్య, శిక్షణ కొరకు ప్రణాళిక రూపొందించవలెనని హుజూరె అన్వర్ అనిరి.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30 జూన్ 2006)

07 మే 2006

## మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య న్యూజిల్యాండ్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

శిక్షణ కార్యదర్శిని వారి విభాగములో జరుగుచున్న కార్యక్రమాల గురించి హుజూరె అన్వర్ ప్రశ్నించిన తరువాత ఇట్లు సూచించిరి. ఎంత మంది యువకులు ఐదు పూటల నమాజ్ చదువుచున్నారో, ఎంత మంది యువకులు సాముహిక నమాజ్ చదువుచున్నారో, ఎంత మంది యువకులు పవిత్ర ఖుర్ఆన్ పఠించుచున్నారో, ఎంత మంది యువకులు రోజు పఠించుచున్నారో మీకు తెలియవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ చదవడం, పవిత్ర ఖుర్ఆన్ చదవడమే అసలు పని. శిక్షణ కొరకు (వివిధ అంశములు అనగా) తల్లిదండ్రుల హక్కులు గలవు. పొరుగు వారి హక్కులు గలవు. ప్రజా సేవా కార్యక్రమములు గలవు. నమాజ్, పవిత్ర ఖుర్ఆన్, ధన త్యాగము, సత్యము పలుకుట, కోపమునకు గురి కాకపోవడం, నిజాయితి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములలోని వివిధ చోట్ల గల పంక్తులను ఎంచుకొని యువకులకు ఇవ్వమని హుజూరె అన్వర్ అనిరి. ఇలా వివిధ సందర్భములలో ఎంచుకొనిన వాటిని యువకులకు ఇవ్వుము. శిక్షణ సమావేశములలో వినిపించవలెను. వారికి పాఠ్యాంశముగా కూడ ఇవ్వవలెను.

శిక్షణ కార్యదర్శికి సూచించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఎంత మంది యువకులకు సాదా నమాజ్ లేదా అనువాదముతో సహా వచ్చును, పవిత్ర ఖుర్‌ఆన్ వచ్చును. ఈ పరిశీలన తరువాత మీరు సంస్కరించ వచ్చును, మెరుగైన కార్యక్రమాలు రూపొందించవచ్చును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొందరు యువకులు అహ్మదియేతర అమ్మాయిలతో వివాహము చేసుకొందురు. కొందరు అమ్మాయిలు అహ్మదియేతర అబ్బాయిలతో వివాహము చేసుకొందురు. రెండు విధాలా సంతానము నష్టపోవును. అందుకే శిక్షణ విభాగము చాలా క్రియాశీలకం కావలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఎన్ని పనులున్నను ఐదు పూటల నమాజులు చదవవలెను. ఐదు పూటలు నమాజ్ చదివేవారు సంస్కరించ బడుదురు. పవిత్ర ఖుర్‌ఆన్ పఠించేవారు కూడ సంస్కరించబడుదురు. మీ సమావేశములలో క్రమం తప్పకుండా వచ్చిన, మస్జిద్‌తో సంబంధమున్న వారు కూడ సంస్కరించబడుదురు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి నెలలో పవిత్ర ఖుర్‌ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములలోని పంక్తులతో కూడ ఒకటి రెండు పుటల కరపత్రము ముద్రించి యువకులకు అందించుము. ఇందులో విభిన్న శీర్షికలతో కూడిన సంస్కరణ అంశములు కూడ యుండవలెను, దీని ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల నుండి పంక్తులను ఎన్నుకొనుము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వెనుకకు జరిగి, అందుబాటులో లేని యువకున్ని అతని ఒకరి స్నేహితుని ద్వారా దగ్గరికి తీసుకరాగలరు. పదవిదారుడు వెళ్లి అతన్ని సంప్రదించుట అనివార్యము కాదు. అతడు జమాఅత్ వ్యవస్థలో చేరి, మస్జిద్‌నకు రావడమే అసలు ఉద్ధేశము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. త్యాగము చేయనిదే ఎవరు ప్రపంచము లో అభివృద్ధి చెందలేరు. త్యాగము చేస్తేనే అభివృద్ధి చెందతారు. మీరు త్యాగము చేయవలెను. కార్యక్రమాలు రూపొందించి పని చేయుము. ఎలా చేయాలో కార్యవర్గము ఆలోచించి పరిష్కారము కనుగొనవలెను. వరుసగా సంప్రదించవలెను. మొదటి విషయమేమనగా దేవునితో సంబంధము ఏర్పరచుము. పవిత్ర ఖుర్ఆన్ పఠన అలవాటు వేయుము.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30 జూన్ 2006)

07 మే 2006

## అహ్మదియ్య జమాఅత్ న్యూజిల్యాండ్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

నెలకొక శిక్షణ సమావేశము జరుగునని శిక్షణ కార్యదర్శి తెలిపెను. మీ సమావేశములలో రాని వారి కొరకు మీరేమి చేసినారని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి. శిక్షణ కార్యదర్శి ఇట్లు చెప్పిరి. మేము గృహములను సందర్శిస్తాము. శ్రద్ధ వహించమని చెప్పుతాము. నమాజులు చదువుచున్నారా, హుజూరె అన్వర్ ఖుత్బాలు వింటున్నారా అని వివరాలు తెలుసుకుంటాము. ఈ విధముగా కొందరు సమావేశములలో రావడం మొదలు పెట్టుతారు.

డిష్‌లు బిగించినారు, కాని ఎంత మంది, కుటుంబములు ఖుత్బాలు వింటున్నారో వివరాలు సేకరించవలసిన అవసరమున్నది. ఎంత మంది ఖుత్బాలు విన్నారు, ఇతర ప్రసారాలు విన్నారో దీని నివేదిక మీకు ప్రతి నెల రావలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30 జూన్ 2006)

13 మే 2006

## అహ్మదియ్య జమాఅత్ జాపాన్ జాతీయ కార్యవర్గముతో సమావేశము

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి నెల ఒక సమావేశము శిక్షణ అంశములతో ప్రత్యేకంగా నమాజుల గురించి నిర్వహించవలెను. నమాజుల గురించి జమాఅత్ ఎంత కృషి చేసినది, దాని ఫలితము ఏమి తేలినదో పరిశీలించవలెను.

ముబల్లిఘీన్లకు సూచనలిచ్చుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. మీ ప్రతి నాలుగవ ఖుత్బా శిక్షణ గురించి యుండవలెను, ప్రతి ఆరవ ఖుత్బా ధన త్యాగము గురించి యుడవలెను. (1)

హుజూరె అన్వర్ ఇట్లు ఉపదేశించిరి. ఎంత మంది ఎమ్.టి.ఏ. ద్వారా ఖుత్బా వింటున్నారో కూడ పరిశీలించవలెను. దీని గురించి నివేదిక తీసుకోగలరని హుజూరె అన్వర్ అనిరి.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30 జూన్ 2006)

07 జూన్ 2007

## అహ్మదియ్య జమాఅత్ జర్మనీ జాతీయ కార్యవర్గముతో సమావేశము

మీటింగ్‌లో హుజూరె అన్వర్ పలు శాఖల వివరాలు

(1) 2012 సం॥లో ఈ విషయములో గౌ॥ నాజిర్ ఆలా ఖాదియాన్ గారికి హుజూరె అన్వర్ ఉపదేశమిట్లు అందెను. "ఇకపై వర్తమాన ఖలీఫా గత ఖుత్బా సారంశమును జుమా ఖుత్బాలో వినిపించాలని భారత్‌లోని సమస్త మజాఅత్‌లలో నియమితులైన మొత్తం ముబల్లిఘీన్లు, మఅల్లిమీన్లకు సూచనలు పంపగలరు". (QND-3307/29.8.2012)

తెలుసుకొంటూ వివిధ శిక్షణ, నిర్వహణ విషయముల గురించి విలువైన సూచనలు చేసి, తమ బలహీనతలను దూరము చేయాలని సూచించిరి. హుజూరె అన్వర్ సూచనల, ఉపదేశముల సారాంశము క్రింద పొందుపరచనైనది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పదవులను సేవగా భావించి చేయుము. అధికారి అనుకునే బదులు సేవా దృక్పథమును అలవర్చుకొనుము. ఈ విషయము గురించి హుజూరె అన్వర్ కీ॥ శే॥ మీర్ దావూద్ అహ్మద్ గారిని ఉదహరించుచు వారు వార్షిక సభ సందర్భమున తన టైటిల్ “అఫ్సర్ జల్సా సాలానా” బదులు “ఖాదిమ్ జల్సా సాలానా” అని వ్రాయించడం మొదలు పెట్టిరని తెలిపిరి.

పదవిదారులకు వ్యతిరేరంగా ఫిర్యాదులను సేకరించు పద్ధతిని తెలుపుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఫిర్యాదులపై కమిటీలు వేసే బదులు ఉత్తరము ద్వారా పదవిదారులతో మీరు ఇందులో పాల్గొన్నారా అని గోప్యముగా తెలుసుకోవలెను. పదవిదారులు కూడ తమ ఆత్మ పరిశీలన చేసుకొని ఫిర్యాదులు సరియైనచో తమను సంస్కరించుకోవలెను. తద్వారా వారి లేదా వారి సంతాన ఏదేని పని వలన జమాఅత్ గౌరవమునకు భంగము కలుగకూడదు. ప్రయత్నించినను తమ లేదా తమ కుటుంబమును సంస్కరించుకోలేనిచో నిష్టాపరతతో తాము స్వయముగా ఈ సేవతో తప్పుకోవలెను. స్థాయిలను బట్టి వ్యవహరించవలెనని హుజూరె అన్వర్ తెలుపుచు ప్రత్యేకంగా సూచించిరి. తమ పై పదవిదారులను గౌరవించుట, వారి విధేయత అనివార్యమని అనిరి. మీకు మీ పై పదవిదారులు మీకు ఒక పని అప్పగించినప్పుడు, వారితో మీకు అయిష్టత యున్నచో మొదట విధేయత వహించుచు ఆ పని

చేయుము. అనంతరం మీరు ఫలానా పొరపాటు చేసినారు, నేను వర్తమాన ఖలీఫాకు ఫిర్యాదు చేస్తానని చెప్పుము.

పదవిదారులు తమ ఉత్తమ ఆచరణను చూపవలెనని కూడ హుజూరె అన్వర్ ఉపదేశించిరి. కొన్ని సందర్భాలలో పదవిదారుల సంసార జీవితంలో మంచి నడవడి యుండదు. తమ కోడల్లు, అల్లుల్లు, పిల్లలు, భార్యలతో వివిదాములుండును. ఇటువంటి బలహీనతలను కూడ దూరము చేయుటకు ప్రయత్నించవలెను. చేయలేనిచో తమ జమాఅత్ సేవలను వీడవలెను. సత్కార్యములలో పరస్పరము సహకరించుకోవలెనని తెలుపుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. అందరి ఉద్దేశము ఒక్కటే. కలిసి పని చేయుము. ఉపశాఖలు జమాఅత్ వ్యవస్థను బలోపేతం చేయుటకు ఉపయోగపడును.

ఒక సంస్కరణ విషయమును సూచించుచు హుజూర్ ఇట్లనిరి. తమ సభలు, మీటింగుల విషయములను బయట చెప్పకూడదు. ఇదొక ప్రాథమిక విషయము. మీటింగు విషయములు న్యాసములు. కనుక వాటిని గౌరవించవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 07 జూలై 2006)

09 జూన్ 2006

## ఖుత్బా జుమాలో పదవిదారులకు సూచనలు

“ఇదే విధముగా అమీర్లు, కేంద్ర అధికారులకు కూడ నేను సూచించునదేమనగా జమాఅత్ సహాకార, విధేయత ప్రమాణమును పెంచదలచినచో స్వయముగా వర్తమాన ఖలీఫా తీర్పులను గుండె చప్పుడును నాడి అనుసరించినట్లే అనుసరించుము. ఈ ప్రమాణమునకు

చేరినచో ఒక సామాన్య అహ్మదీ ఎలా విధేయత వహించునో చూడగలరు.

ప్రతి స్థాయిలో పదవిదారులైనను, స్థానిక కార్యవర్గ సభ్యులైనను లేదా జమాఅత్ అధ్యక్షుడైనను, రీజ్నల్ అమీర్లు లేదా కేంద్ర కార్యవర్గ సభ్యుడు లేదా అమీర్ జమాఅత్ అయినను తమ ఆలోచనను తమ, తమ మనసు కోరికలను, అహంకారములను బలిచేయుము అను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విధించిన స్థాయికి చేర్చవలెను.

ఇక్కడ నేను మురబ్బీలు, ముబల్లిఘీన్లకు కూడ ఒక విషయము చెప్పదలచితిని. అమీర్ లేదా పదవిదారులలో జమాఅత్ ఆచారములకు విరుద్ధముగా ఏదైనా విషయము చూచినచో పదవిదారులకు, అమీర్‌కు ఏకాంతముతో సూచించుము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . ఆయా పదవిదారులు, అమీర్ అయినను తమ మాటపై పట్టుబట్టినచో జమాఅత్ ప్రయోజనము దెబ్బతింటున్నదని మీరు భావించినచో వర్తమాన ఖలీఫాకు సమాచారము పంపుము. మురబ్బి, అమీర్ మధ్య సంయమనము (Understanding) లేదు, లేదా పరస్పరం సహకారము లేదనే భావన ఎన్నడు జమాఅత్‌లో వ్యాపించకూడదు.

మురబ్బీలు గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా ఏ జమాఅత్ లేదా వ్యక్తి ఆలోచనలో ఫలానా మురబ్బి లేదా ముబల్లిఘ్‌నకు ఫలానా వ్యక్తితో సమీప సంబంధములు గలవనే భావన కలుగకూడదు. ... తమను తాము ప్రతి సాకుతో దూరముంచి, ప్రతి సంబంధమును త్యజించి జమాఅత్ ప్రయోజనము కొరకు మురబ్బి, ముమల్లిఘ్ లేదా కేంద్ర పదవిదారుడు పని చేయవలెను."

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 30 జూన్ 2006)

09 జూన్ 2006

**లజ్నా ఇమాఇల్లాహ్ జర్మనీ జాతీయ కార్యవర్గముతో సమావేశము**

హుజూరె అన్వర్ మరోసారి ముసుగు అవసరమును నొక్కి చెప్పుచు ఇట్లనిరి. దేవుని ఆదేశమైనందున మీరు ముసుగు ధరించాలని అమ్మాయిలకు ఆలోచన కలిగించుము. జమాఅత్ ఆచారములను పాటించినచో ఎలాంటి కాంప్లెక్స్ (ఇబ్బంది) యుండదు. దీనితోటే ప్రచార మార్గములు తెరుచుకొనును. పాకిస్తాన్ నుండి కొందరు అమ్మాయిలు వివాహము చేసుకొని వచ్చెదరు. అక్కడ వారు ముసుగు ధరించేవారు, కాని ఇక్కడికి రాగానే తీసివేయుదురు. ఇది స్వంత ఇబ్బంది వలన కూడ లేదా భర్త చెప్పడంతో కావచ్చును. జర్మన్ స్త్రీ అహ్మదీ అయిన తరువాత నిండు దుస్తులు ధరించినచో ముసుగు ధరించడంలో వీరికి గల ఇబ్బంది ఏమిటి? నేటి కాలములో text message ఆచారము మొదలైనది. ఇది కూడ తెలిసినవారికి తప్ప మరెవరికి పంపకూడదు. కొన్ని సార్లు స్నేహితురాల్లు ఇతరులకు నంబర్లు ఇచ్చివేయుదురు. కనుక ఈ అంశమును కూడ దృష్టిలో యుంచుకోవలెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 07 జూలై 2006)

10 జూన్ 2006

**ఖాయిదీన్, రీజ్నల్ ఖాయిదీన్, ఖుద్దాముల్ అహ్మదియ్యా జర్మని జాతీయ కార్యవర్గముతో సమావేశము**

శిక్షణ కార్యదర్శితో హుజూరె అన్వర్ ఇట్లనిరి. యువకుల వివాదములను దూరము చేయుటకు ఉపదేశములు చేయుము. చాలా మంది సమాజములో మంచిగుందురు. కాని తమ గృహములో పరిస్థితులు భిన్నముగా యుండును. ఎవరిని సంస్కరించవలెనో అతని మంచి

స్నేహితున్ని అన్వేషించి అతని స్థితులను చక్కదిద్దుటకు ప్రయత్నించుము. ప్రజలను సంస్కరించి, వారిని జమాఅత్ వ్యవస్థలో చేర్చుటయే దీని ఉద్ధేశము.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 07 జూలై 2006)

14 జూన్ 2006

## అన్సారుల్లాహ్ జర్మనీ జాతీయ కార్యవర్గముతో సమావేశము

శిక్షణ, తాలీముల్ ఖుర్ఆన్ విభాగమును పరిశీలించుచుండగా హుజూరె అన్వర్ ఇట్లు ప్రశ్నించిరి. మొదట మస్జిదుల, నమాజ్ కేంద్రముల సంఖ్యను తెలుసుకొనుము. అనంతరం ఎన్ని మజ్లిసులలో సామూహిక నమాజ్ ఏర్పాటు గలదో చూడుము. ప్రతి చోట కనీసం రెండు నమాజులైనను సామూహిక నమాజ్ కావలెను.

మార్చిలో మేము శిక్షణ వారోత్సవము జరుపుకున్నాము, నమాజ్ చదివేవారి, పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారి సంఖ్య పెరిగినట్లు ఏప్రిల్ నివేదికతో తెలిసినదని హుజూర్‌కు విన్నవించనైనది.

ఈ మార్పు వారోత్సములోనే కనిపించినదా లేదా తరువాత కూడ కొనసాగుచున్నదా తెలుసుకొనుటకు మరల నివేదిక తెప్పించు కొనుము. పిల్లల శిక్షణ వైపు అన్సార్లు దృష్టి సారించాలని తెలుపుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ద్వితీయ శ్రేణి అన్సార్ల చిన్న పిల్లలు పెద్ద సంఖ్యలో గలరు. పిల్లలు సద్గుణములను అలవర్చుకొనుటకు వారికి మంచి శిక్షణ ఇవ్వుము. గౌ॥ అమీర్ గారి మనవికి సమాధానముగా హుజూరె అన్వర్ ఇట్లనిరి. తరువాతి తరంను జమాఅత్ వ్యవస్థతో జోడించుటకు పిల్లలను మంచిగా చక్కదిద్దవలెనని అన్సార్లను ఉపదేశించిరి.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 14 జూలై 2006)

05 మే 2008

## అమెరికా జాతీయ కార్యవర్గముతో సమావేశము

శిక్షణ కార్యదర్శితో హుజూరె అన్వర్ శిక్షణ కొరకు గల ప్రత్యేక కార్యక్రమము ఏమిటని అడిగిరి. శిక్షణ సెమినార్ల ఒక సిరీస్ కొనసాగుచున్నదని కార్యదర్శి తెలిపిరి. జమాఅత్‌లలో మీ శిక్షణ కార్యదర్శులు క్రియాశీలకంగా (active) యున్నచో మీరు సులభంగా స్పందన తెలుసుకోవచ్చు. తమ శిక్షణ కార్యదర్శులను active చేయమని సూచించిరి.

శిక్షణ కార్యరద్శి "జాతీయ ఇస్లాహి కమిటి" పనుల గురించి తెలిపిరి. కేంద్రములో, జమాఅత్‌లలో ఇస్లాహి కమిటి సన్నద్ధముగా, క్రియాశీలకంగా యున్నచో నేటి కాలములో అధికముగా యున్న matrimonial (వివాహ సంబంధముల) ఇబ్బందలు తలెత్తవు.

ఇస్లాహి కమిటీలో గత సం॥ వచ్చిన సమస్యలు, ఈ సం॥ వచ్చిన సమస్యలను చూచినచో సంఖ్య తగ్గినదా పెరిగినదా అని హుజూరె అన్వర్ ప్రశ్నించిరి.

హుజూరె అన్వర్ సేవలో నివేదిక ప్రవేశ పెట్టుచు అలార్మింగ్ సమస్యలు వచ్చుచున్నాయి, ఆందోళన కలుగుచున్నది. ప్రతి నెల వచ్చుచున్నాయని తెలుపనైనది. ఇటువంటి కొన్ని సమస్యలు ఉమూరె ఆమ్మ, ముబల్లిఘీన్‌లకు తెలిసియుండును. వాటి గురించి వివరాలు సేకరించుమని హుజూరె అన్వర్ అనిరి.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 15 ఆగస్టు 2008)

✡✡✡✡✡

# సంస్కరణ, శిక్షణ నాలుగు ప్రధాన మార్గములు

ఖాదియాన్, భారత జమాఅత్ సభ్యుల శిక్షణ కొరకు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ క్రింది ఆదేశమును గౌరవనీయులైన వకీల్ తామీల్, తన్ఫీజ్ లండన్ గారు పంపిరి.

"జమాఅత్‌పరంగా తీసుకోబడిన నిర్ణయముల పట్ల సత్వరమే విధేయత, వినమ్రత ఉదాహరణను చూపవలెను. కాని గత 25 సం॥ల నుండి ఖాదియాన్ ప్రజలలో ఈ ఉదాహరణ అదృశ్యమైనది. .... మీ లోని ఒక్కరు కూడ వీరి శిక్షణ పట్ల తమ బాధ్యతలను నెరవేర్చలేదని ఈ విషయము సూచించుచున్నది. నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్, సదారత్ ఉమూమి, ఖుద్దాముల్ అహ్మదియ్య తమ బాధ్యతలను నిర్వర్తించలేదు. వారిలో విధేయత, వినమ్రత స్ఫూర్తిని కలిగించలేదు. మీ స్థితిపై అల్లాహ్ తఆలా దయ చూపుగాక! తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించుటకు, అక్కడి ప్రజలను సంస్కరించుటకు అనుగ్రహించుగాక!"

(WTT-7947/ 17.07.2015)

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ విచారించదగ్గ ఆదేశమును పంపుచు గౌరవనీయులైన వకీల్ తామీల్, తన్ఫీజ్ లండన్ గారిట్లు వ్రాసిరి.

"హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి పై ఆదేశము మనందరి కొరకు గ్రహించదగ్గది. ఈ సందర్భమున జమాఅత్ సభ్యులందరి శిక్షణ కొరకు సరియైన, అనివార్య ఏర్పాట్లు

తక్షణమే చేయనిచో అన్సార్‌తో పాటు ఖుద్దామ్, అత్ఫాల్‌లలో కూడ శిక్షణ పరంగా చాలా లోపములు మిగిలిపోయే అవకాశమున్నది. ఇందుకు తల్లిదండ్రులతో పాటు పదవిదారులు కూడ బాధ్యులగుదురు. ఈ విషయములో భవిష్యత్తు గురించి సూచనలు పొందిన తరువాత ఆదేశనుసారము ఇట్లు తెలుపుచున్నాను.

(1) సమస్త కేంద్ర మస్జిదులు, జమాఅత్ వీధి మస్జిదులలో ఐదు పూటల నమాజులలో సభ్యులు పూర్తిగా హాజరయ్యే విధముగా ప్రత్యేక శ్రద్ధ చూపగలరు. ఈ విషయములో జమాఅత్, ఉపశాఖల వీధి స్థాయి పదవిదారులందరు సమీక్షించి వీధిలోని ఎవరెవరు నమాజులలో సోమరులుగా యున్నారో గర్తుంచగలరు. అనంతరం తమ లోపమును గుర్తించి, సంస్కరించుకొను విధముగా ఇటువంటి సభ్యులందరికి జమాఅత్, ఉపశాఖల వీధి స్థాయి పదవిదారులందరు సమంజసమైన, ప్రభావిత రూపంలో నచ్చచెప్పగలరు. ఇటువంటి సభ్యులు తిరిగి పదవిదారుల పట్ల అసహ్యత పెంచుకొనే పద్ధతిని అవలంభించరాదు. ఇందుకు అందరికంటే ముందు కేంద్ర, వీధి స్థాయి జమాఅత్, ఉపశాఖల పదవిదారులందరు తమ, తమ పిల్లల ఉదాహరణ చూపవలెను. పదవిదారులు లేదా వారి పిల్లలు స్వయముగా నమాజులలో సోమరులుగా యుండి జమాఅత్ ఇతర సభ్యులు, వారి పిల్లలకు సామూహిక నమాజ్ గురించి ఆదేశించుట భావ్యము కాదు.

(2) ప్రతి కేంద్ర, వీధి మస్జిద్‌లో ఫజ్ర్ నమాజ్, అస్ర్ నమాజ్ తరువాత క్రమం తప్పకుండా ఖుర్‌ఆన్, హదీస్ పాఠము బోధించే ఏర్పాటు యుండవలెను. జమాఅత్, ఉపశాఖల వీధి స్థాయి పదవిదారులందరు ఈ సందర్భమున అధికాధికముగా సభ్యులు హాజరయ్యేందుకు ఏర్పాట్లు

చేయవలెను.

(3) వర్తమాన ఖలీఫా ఖుత్బా జుమా, ఇదే విధముగా రుండు పండుగలు, వివిధ దేశముల సభలు, ఉపశాఖల సమావేశముల సందర్భమున చేసిన ఉపన్యాసములను జమాఅత్ సభ్యులు సామూహికంగా వినుటకు, దర్శించుటకు జమాఅత్ నిర్వహకుల తరపున మంచి ఏర్పాటు కావలెను. ఇందుకు అందరికంటే ముందు కేంద్ర, వీధి స్థాయి జమాఅత్, ఉపశాఖల పదవిదారులందరు తాము, తమ పిల్లలతో హాజరై ఉదాహరణ చూపవలెను. అనంతరం జమాఅత్ ఇతర సభ్యులను ఆదేశించవలెను.

(4) భారత దేశ జమాఅత్ సభ్యుల శిక్షణ కొరకు జమాఅత్ వారపత్రిక బదర్ ఉర్దుతో పాటు ఇప్పుడు కొన్ని ప్రాంతీయ భాషలలో కూడ ముద్రించబడుచున్నది. ఈ ముద్రణలన్నిటితో జమాఅత్ సభ్యులు ఎంత వరకు ప్రయోజనము పొందుచున్నారో సమీక్షించవలెను. ప్రతి గృహమునకు ఈ చరిత్రాత్మక జమాఅత్ పత్రిక ఒక ప్రతి తప్పక చేరేటట్టు కృషి చేయగలరు.

ఈ మార్గదర్శనములను పాటించుటలో ఇట్లు తెలుపనైనది.

(అ) ఖాదియాన్, భారత్‌లోని సమస్త కేంద్ర, వీధి స్థాయి మస్జిదులలో, నమాజ్ కేంద్రములలో పై ఆదేశానుసారము ఐదు పూటల నమాజ్‌ల కొరకు కేంద్ర, జమాఅత్, ఉపశాఖల పదవిదారుల ద్వారా చర్యలు మొదలు పెట్టగలరు. ఇదే విధముగా ఫజ్ర్ నమాజ్, అసర్ నమాజ్ తరువాత ఖుర్ఆన్, హదీస్ పాఠము కొరకు కూడ అన్ని మస్జిదులలో/నమాజ్ కేంద్రములలో ప్రత్యేక ఏర్పాట్లు చేయవలెను. ఈ సందర్భమున కూడ పై ఆదేశానుసారము సభ్యులందరు హాజరయ్యే

విధముగా పాటింపజేయగలరు.

(ఆ) ప్రతి జుమా సందర్భమున వర్తమాన ఖలీఫా ప్రత్యక్ష ప్రసార ఖుత్బా జుమా, ఇలాగే రెండు పండుగలు, వివిధ దేశముల సభలు, ఉపశాఖల సమావేశముల సందర్భమున చేసిన ప్రసంగములను సామూహికంగా చూపించుటకు భారత్‌లోని అన్ని జమాఅత్‌లలో కేంద్ర, వీధి మస్జిదులు/నమాజ్ కేంద్రములలో M.T.A. ఏర్పాట్లు చేయగలరు. ఈ మొత్తం సందర్భములలో ప్రత్యేకంగా ఖాదియాన్‌లో తమ తమ వీధి మస్జిదులలో, ఆ వీధిలో నివసించే కేంద్ర అధికారులు, ఉద్యోగులు, జమాఅత్, ఉపశాఖల పదవిదారులు తమ పిల్లలతో కలిసి ఖుత్బా జుమా వినుటకు స్వయముగా హాజరు కావలెను. ఈ సందర్భమున హాజరు కాని సభ్యులందరి పేర్లను గోప్యముగా వీధి స్థాయి పదవిదారులు వ్రాసుకోవలెను. అనంతరం ఇటువంటి సభ్యులకు నచ్చచెప్పుటకు, వారిని సంస్కరించుటకు వీధి స్థాయి పదవిదారులు, ఇస్లాహి కమిటీలు సంయుక్తముగా చర్యలు చేపట్టగలరు.

(ఇ) వార పత్రిక బదర్ వివిధ భాషల ముద్రణలు భారత దేశములోని జమాఅత్ ప్రతి గృహమునకు చేరేటట్లు అన్ని విధాలా కృషి చేయగలరు. ఇతర ప్రాంతీయ భాషలలో బదర్ ముద్రించే చాలా అవసరమున్నచో, ఆయా భాషలలో కూడ ముద్రించుటకు నిర్ణీత పద్ధతిలో చర్యలు చేపట్టగలరు.

✡ పై మార్గదర్శనములన్ని ఖాదియాన్, భారత దేశ ఇతర జమాఅత్‌లన్నిటిలో ఇట్లు సర్క్యులర్ జారీ చేయగలరు. ఈ మార్గదర్శనములన్నిటిని వీధులలో, స్థానిక జమాఅత్, ఉపశాఖల నిర్వాహకుల ద్వారా సర్క్యులర్ చేయించగలరు. వాటికనుగుణంగా సత్వరమే పాటించుటకు

చర్యలు మొదలు పెట్టగలరు. ఇంకో విషయమేమనగా పై విషయములన్నిటి పట్ల చర్యల గురించి ఇక ముందు మాస నివేదిక పంపుటకు వీధి, మజ్లిస్, జమాఅత్ స్థాయి మాస నివేదికలలో ఒక కాలమ్ చేర్చగలరు. సమస్త వీధి పదవిదారులు ఈ విషయముల గురించి ప్రతి నెల తమ నివేదికలలో తమ కార్యాచరణ వివరములు వ్రాయగలరు.

ఇదే విధముగా పై విషయముల గురించి వీధి స్థాయి పదవిదారులు చర్యలు చేపట్టవలెనని సూచించగలరు. వీధి స్థాయి కంటే పై స్థాయి జమాఅత్, ఉపశాఖల పదవిదారులు పైన సూచించిన విషయములలో బాధ్యులు కారని దీని భావము కాదు. తుది బాధ్యత వీధి స్థాయి కంటే పై స్థాయి పదవిదారులదే. కావున వీరందరు తమ తమ బాధ్యతలను నెరవేర్చగలరు, పూర్తిగా పరిశీలించగలరు. భారత జమాఅత్‌లలో పై మార్గదర్శనముల ఆధారముగా ఏర్పాట్లు, చర్యలు పూర్తి చేయు ప్రాథమిక బాధ్యత సదర్ / అమీర్, ఉపశాఖల స్థానిక ఖాయిద్ / జయీమ్ / సదర్ లజ్నపై గలదు. ఇదే విధముగా ఖాదియాన్‌లో స్థానిక అమీర్, మూడు కేంద్ర ఉపశాఖల అధ్యక్షులు తమ తమ పరిధిలో బాధ్యులు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉపశాఖలు, జమాఅత్ పదవిదారులు దుఆలతో తాము, తమ పిల్లల ఉదాహరణ చూపుచు ఈ విషయములో అసాధారణ రీతిలో పని చేసినప్పుడే పై విషయముల గురించి సానుకూల ఫలితములు వెలువడును. అల్లాహ్ తఆలా తామందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

(WTT-8420/ 12.08.2015)

పై ప్రాథమిక సూచనల గురించి ఒక కేంద్ర కమిటీలో చర్చించి, పై సూచనలను పొందుపరచి ప్రతి ఆదేశమును పాటించుటకు ఒక

ప్రణాళిక రచించి మొత్తం జమాఅత్ గౌ॥ జిల్లా అమీర్లు, స్థానిక అమీర్లు, సదర్లు, ముబల్లిఘీన్లకు ఒక సర్కులర్ ఆగస్టు 2015లో పంపించబడెను.

ఈ చర్చ, ప్రణాళిక నివేదిక హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారికి పంపబడగా హుజూర్ అఖ్దస్ ఇట్లు ఆదుశించిరి.

"సరే. పంపించబడిన మార్గదర్శనములను సత్వరమే పాటించేటట్లు చర్యలు మొదలు పెట్టగలరు. తమ తమ బాధ్యతలను ఉత్తమ రీతిలో నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా తామందరి పదవిదారులను అనుగ్రహించుగాక! అడుగడుగున తన సహాయ, సహకారముతో కరుణిచుగాక! ఆమీన్"

(WTT-8587/ 18.08.2015)

పై ప్రాథిమక నాలుగు ఆదేశమును పాటించుటకు, నిర్ణీత ఫలితములను పొందుటకు నజారత్ ఉల్యా మాస నివేదికలో ఇందుకు ఒక కాలమ్ చేర్చబడెను. దాని నకలును చివరలో 42వ పుటలో చేర్చనైనది.

భారత దేశ జమాఅత్‌లలో పెరుగుచున్న శిక్షణపరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించుటకు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఖాదియాన్‌లో ఒక కేంద్ర ఇస్లాహి కమిటీని స్థాపించినారు. దీనికి అధ్యక్షులుగా నాజిర్ ఆలా ఖాదియాన్ యుందురు. కార్యదర్శిగా గౌ॥ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యాహ్ యుందురు. భారత జమాఅత్ లన్నిటిలో కూడ ఈ క్రింది వివరముల ప్రకారము ఇస్లాహి కమిటీలను స్థాపించాలని ఆదేశించిరి.

| క్ర. సం. | పదవి పేరు | వీధి స్థాయి | స్థానిక జమాఅత్ స్థాయి |
|---|---|---|---|
| 1 | సదర్ ఇస్లాహీ కమిటి | వీధి అధ్యక్షుడు | స్థానిక సదర్/ అమీర్ |
| 2 | ఇస్లాహీ కమిటి కార్యదర్శి | వీధి స్థాయి ఇస్లాహ్ వఇర్షాద్ కార్యదర్శి | స్థానిక ఇస్లాహ్ వఇర్షాద్ కార్యదర్శి |
| 3 | సభ్యులు | వీధి స్థాయి సాధారణ విషయముల కార్యదర్శి | స్థానిక సాధారణ విషయముల కార్యదర్శి |
| 4 | సభ్యులు | వీధి స్థాయి జయీమ్ ఖుద్దాముల్ అహ్మదియ్య | స్థానిక ముహ్తమిమ్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య |
| 5 | సభ్యులు | వీధి స్థాయి జయీమ్ అన్సారుల్లాహ్ | స్థానిక జయీమ్ ఆలా మజ్లిస్ అన్సారుల్లాహ్ |
| 6 | సభ్యులు | వీధి స్థాయి సదర్ లజ్నా | స్థానిక సదర్ లజ్నా |
| 7 | సభ్యులు | వీధి స్థాయి ముబల్లిఘ్/ముఅల్లిమ్ | లోకల్ అన్జుమన్ మురబ్బి |

(WTT-226/ 11.11.2015)

ఇస్లాహి కమిటీ ప్రతి నెల క్రమం తప్పకుండా ఒక మీటింగ్ చేసి నివేదిక పంపుటకు హుజూరె అన్వర్ ఆదేశము మేరకు కేంద్ర ఇస్లాహి కమిటీ ఒక నివేదిక పత్రమును సిద్ధము చేసి, హుజూరె అన్వర్ ఆమోదము పొందనైనది. అది పుట 40లో గలదు. హింది, ఆంగ్ల భాషలో కూడ దీని

అనువాదము ముద్రించి పంపుచున్నాము.

ఇక పాటించు, పాటింపజేయు అవసరమున్నది. అల్లాహ్ తఆలా పదవిదారులందరిని ఇందుకు అనుగ్రహించుగాక! ఆమీన్

✧✧✧✧

సదర్/ అమీర్ మాస నివేదిక పత్రములోని 4 వ పేజి (నమూనా)

☆ప్రత్యేక కాలమ్ హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా 4 ప్రాథమిక ఆదేశముల ఆచరణలో చేయబడిన కార్యక్రమముల నివేదిక

| క్ర.సం. | ప్రశ్న | నివేదిక | సూచన |
|---|---|---|---|
| 1 | జమాఅత్ పదవిదారుల, నమాజ్ వయసుకు చేరిన పదవి దారుల పిల్లల పట్టిక సిద్ధము చేసినారా ? | | |
| 2. | దాని ప్రకారము నమాజ్ బా జమాఅత్, దర్సుల్ ఖుర్ఆన్/హదీస్/ప్రవచనములలో వారి హాజరీని పర్యవేక్షించుచున్నారా ? | | |
| (i) | 1వ, 2వ అంశమును ఎంత మంది పదవిదారులు, వారి పిల్లలు పాటించుచున్నారు ? | | |
| (ii) | 1వ, 2వ అంశమును పాటించుటలో ఎంత మంది పదవిదారులు, వారి పిల్లలు అలసత్వము వహించు చున్నారు. ? | | |
| (iii) | 1వ,2వ అంశములో జమాఅత్ ఇతర సభ్యుల హాజరీ పరిస్థితి ఎట్లున్నది ? | | |
| 3. | హుజూరె అన్వర్ ఖుత్బా జుమా ఇతర ప్రసంగములను ప్రత్యక్షముగా వినిపించే సౌకర్యము గలదా ? | | |
| (i) | మస్జిదులు/నమాజ్ కేంద్రములలో ఎంత మంది పదవిదారులు వారి పిల్లలు హాజరై హుజూరె అఖ్దస్ ఖుత్బా వింటున్నారు? (3వ అంశము) | | |
| (i) | ఒకచోట సమావేశమై వింటున్న జమాఅత్ ఇతర సభ్యుల సంఖ్య ఎంత ? (3వ అంశము) | | |
| 4. | ఎన్ని గృహములలో బదర్ వార పత్రిక తెప్పించు చున్నారు? | | |
| (i) | మిగిలిన గృహములలో జారీ చేయుటకు చేసిన కృషి ఏమిటి ? | | |

## సంస్కరణ (ఇస్లాహీ) కమిటి నివేదిక పత్రము

**జమాఅత్ పేరు:.................. జమాఅత్ సభ్యుల సంఖ్య:.....**

**నివేదిక కాలము:......................... సం: 2016**

**సూచన:** ఇస్లాహ్ వ ఇర్షాద్ కార్యదర్శి, ఉమూరె ఆమ్మ కార్యదర్శి, ఖాయిద్ ఖుద్దాముల్ అహ్మదియ్య, జయీమ్ మజ్లిస్ అన్సారుల్లాహ్, సదర్ లజ్న ఇమాఇల్లాహ్ ద్వారా ఈ క్రింది విషయములు సంస్కరణ సమితిలో ప్రవేశ పెట్టబడినవి.

| | | |
|---|---|---|
| **నమాజ్** | నమాజ్ చదవని వారి సంఖ్య:.........................<br>నమాజ్ చదవని వారినెందరిని సంప్రదించిరి ? ......<br>జుమా నమాజ్ చదవని వారి సంఖ్య:..................<br>జుమా నమాజ్ చదవని వారినెందరిని సంప్రదించిరి ?<br>తీసుకున్న చర్యల ఫలితము:............................ | |
| **ప్రత్యక్ష ఖుత్బాజుమా, సభలు** | మస్జిద్‌నకు వచ్చి ఖుత్బా జుమా వినని వారి సంఖ్య : ..............................................<br>ఎందరిని సంప్రదించినారు ? .........................<br>సభలలో పాల్గొనని వారి సంఖ్య:.......................<br>చేపట్టిన చర్యల ఫలితము:.............................. | |
| **వివాదములు** | వివాదముల మొత్తం సంఖ్య .........................<br>భార్యాభర్తల వివాదములు ............................<br>ఆస్తి, ఆర్థిక తగాదాలు ...............................<br>పరస్పర జగడముల సమస్యలు .....................<br>పరస్పర వాజ్యముల సంఖ్య ........................<br>కోర్టును ఆశ్రయించిన వారి సంఖ్య ?................<br>ఈ విషయములో ఇస్లాహీ సమితి తీసుకున్న చర్యల ఫలితము ........................................ | |

| | | |
|---|---|---|
| వివాహ సంబంధములు | ఇతరులలో ఎందరు వివాహము చేసుకున్నారు? ....<br>ఇటువంటి దృక్పథము కలిగిన వారెందరున్నారు ?<br>(పేర్లతో సహా నివేదిక) ................................<br>నచ్చచెప్పుటకు చేసిన ప్రయత్నముల ఫలితము .....<br>.................................................................... | |
| ఇతరములు | పదవిదారుల, ముబల్లిఘ్ / ముఅల్లిమ్‌ల మధ్య సమన్వయమున్నదా ? ..................................<br>పదవిదారుల మధ్య సమన్వయమున్నదా ? ..........<br>ముసుగు ధరించన మహిళల సంఖ్య ..................<br>ఇంటర్నెట్ దుర్వినియోగదారుల సంఖ్య ...............<br>దుస్సాంగత్యమునకు అలవాటు పడుచున్న వారి సంఖ్య ..................................................<br>మత్తుకు బానిసలైన వారి సంఖ్య .......................<br>ఈ విషయములన్నిటి సంస్కరణ కొరకు చేసిన ప్రయత్నముల ఫలితము ................................ | |
| **నివేదక గూర్చి అభిప్రాయము:** | | |

ఇస్లాహి సమితి అధ్యక్షుని పేరు: సంతకము, ముద్ర, తేది:

మొబైల్ నం: ఇ-మెయిల్ ఐడి:

పూర్తి చిరునామా: పిన్ కోడ్: